A1TV NEWS

నేటి ఆంధ్రప్రగతి

APTEL 2023/16425

తెలుగు దినపత్రిక

సంచిక :01 సంపుటి : 98 బుధవారం అక్టోబర్ 18 - 2023 పేజీలు 4. వేల :4 /

విలేకరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి
నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ
పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు
ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు,
మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006
9494220260

ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

# ఏపీలో కుల గణన....

## సీఎం జగన్ సంచలన నిర్ణయం.

ఆంధ్ర ప్రగతి అమరావతి అక్టోబర్ 16: దేశంలో ఇపుడు కుల గణన డిమాండ్ పెద్ద ఎత్తున వినిపిస్తోంది. దీనికి మొదట నాంది పలికింది బీహార్ స్టేట్. దేశంలో ఇపుడు కుల గణన డిమాండ్ పెద్ద ఎత్తున వినిపిస్తోంది. దీనికి మొదట నాంది పలికింది బీహార్ స్టేట్. నితీష్ కుమార్ నాయకత్వంలోని జేడీయూ ప్రభుత్వం కుల గణనను తొలిసారి చేపట్టి దేశంలో సామాజిక రాజకీయ సంచలనం రేకెత్తించింది. ఆ తరువాత ఇండియా కూటమి తరపున రాహుల్ గాంధీ నుంచి విపక్షాలు అన్నీ కేంద్రం మీద డిమాండ్ పెట్టాయి. దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలని ఇండియా కూటమి కోరింది. అయితే ఇది ఎన్నికల స్టంట్ గానే ఎన్డీయే పెద్దలు భావిస్తూ పక్కన పెట్టేస్తున్నారు. మరో వైపు కొన్ని రాష్ట్రాలు తాముగా స్వచ్ఛందంగా తమ రాష్ట్రాలలో కుల గణన కార్యక్రమం చేపట్టాయి. అందులో పంజాబ్ ఒడిషా రాష్ట్రాలు ఉన్నాయి. ఇక ఏపీలో జగన్ నాయకత్వంలోని వైసీపీ ప్రభుత్వం కూడా కుల గణన చేపట్టాలని డిసైడ్ అయిందని తెలుస్తోంది. ఏపీలో మరో ఆరు నెలల వ్యవధిలో ఎన్నికలు ఉన్నాయి. ఈ నేపధ్యంలో కుల గణన చేపట్టడం ద్వారా రాజకీయంగా లబ్దిని పొందేందుకు మాస్టర్ ప్లాన్ వేస్తున్నట్లుగా విపక్షాల నుంచి విమర్శలు వస్తున్నాయి. ఈ ఏడాది నవంబర్ 15 నుంచి ఏపీలో ఉమ్మడి పదమూడు జిల్లాలలో ఈ కుల గణన కార్యక్రమం స్టార్ట్ అవుతుంది అని తెలుస్తోంది. ఆరు నెలల పాటు ఈ కార్యక్రమం ఏపీ అంతటా ముమ్మరంగా సాగుతుంది అని అంటున్నారు. ఏపీలో కుల గణన బాధ్యతను గ్రామ వార్డు సచివాలయం పర్మనెంట్ ఉద్యోగులకు




అప్పగించారు. ఇప్పటిదాకా ఏ రకమైన డేటా కోసమైనా వాలంటీర్లను ఉపయోగించుకునేవారు. కానీ వాలంటీర్లు ప్రభుత్వ ఉద్యోగులు కారు. దాంతో అనవసరం అయిన వివాదాలు వస్తాయన్న కారణంతో ఈసారికి వారిని పక్కన పెడుతున్నారు. తాము శాశ్వత ఉద్యోగాలు ఇచ్చిన సచివాలయ వ్యవస్థనే ఉపయోగించుకుని పెద్ద ఎత్తున కుల గణన కార్యక్రమం ఏపీలో చేపట్టనున్నారని తెలుస్తోంది. ఇదిలా ఉండగా కుల గణన చేయడానికి గతంలోనే ప్రభుత్వం ఒక కమిటీని నియమించింది. ఇపుడు దానికి అనుగుణంగా కుల గణనను వేగవంతం చేయనుంది అని అంటున్నారు. కుల గణనను సచివాలయ ఉద్యోగులు ఇంటింటికీ వెళ్ళి చేపట్టాల్సి ఉంటుంది. ఆ డేటాను వారు వారి మీద ఉన్నతాధికారులు కూడా రెండవసారి చెక్ చేస్తారు.

కుల గణన డేటా సక్రమంగా రావడం కోసం రెవిన్యూ ఇన్స్పెక్టర్ స్థాయి అధికారులను సూపర్ వైజర్లుగా నియమిస్తారు. ఇక కుల గణన సక్రమంగా సాగడం కోసం విపక్షాల నుంచి విమర్శలు రాకుండా ఉండడం కోసం ప్రభుత్వం ప్రత్యేక మొబైల్ యాప్ ని దీని కోసం తీసుకునివస్తోందని తెలుస్తోంది. ప్రతీ కుటుంబం నుంచి సేకరించిన డేటాను ఆ యాప్ లో ప్రత్యేకంగా భద్రపరుస్తారు. ఈ యాప్ ని రూపొందించే పనిలో ప్రభుత్వం ప్రస్తుతం కసరత్తు చేస్తోంది అని అంటున్నారు. కుల గణనను చేపట్టడం ద్వారా బీసీ ఇతర బడుగు కులాలను తమ వైపు తిప్పుకోవాలన్న రాజకీయ ఎత్తుగడలో వైసీపీ ఉందని అంటున్నారు. అయితే ఎన్నికల ముందు చేపడుతున్న ఈ కుల గణన సకాలంలో పూర్తి అవుతుందా అన్నది పెద్ద డౌట్ గా ఉంది. ఎందుకంటే షెడ్యూల్ ప్రకారం ఎన్నికలు జరిగితే మార్చి మూడవ వారంలో నోటిఫికేషన్ రిలీజ్ అవుతుంది. ఆరు నెలల వ్యవధిలో కుల గణన పూర్తి కావడం అంటే అప్పటికి నాలుగైదు నెలలు మాత్రం సమయం ఉంటుంది. మరి ఒక్కసారి కనుక ఎన్నికల షెడ్యూల్ ప్రకటిస్తే ఎన్నికల కోడ్ అమలులోకి వస్తుంది. అయితే ప్రభుత్వం మాత్రం కచ్చితంగా అనుకున్న టైం లోనే కుల గణన పూర్తి చేఅస్తుందని వైసీపీ వర్గాలు అంటున్నారు. ఏపీలో రాజకీయం పూర్తిగా కులాల వారీగా విడిపోయిన నేపధ్యం ఉంది. దీంతో ఈసారి గుత్తమొత్తంగా బీసీల ఓట్లను తమ ఖాతాలో వేసుకోవడానికే ఈ కులగణన అని విమర్శలు ఉన్నాయి. ఏది ఏమైనా వైసీపీ మాస్టర్ స్ట్రోక్ కుల గణన అని అంటున్నారు.

## నన్ను కలవకూడదని చెప్పడానికి ఈ ప్రభుత్వానికి హక్కు ఎక్కడిది?

### -నారా భువనేశ్వరి



ఆంధ్ర ప్రగతి రాజమండ్రి అక్టోబర్ 17: చంద్రబాబుకు మద్దతుగా, రాజమహేంద్రవరంలో ఉన్న తనను కలిసి మనోధైర్యాన్ని ఇవ్వడానికి తెలుగుదేశం పార్టీ శ్రేణులు సంఘీభావ యాత్ర చేపడితే అందులో తప్పేముంది అని నారా భువనేశ్వరి ప్రశ్నించారు.సంఘీభావం తెలిపేవారికి నోటీసులు ఇవ్వడాన్ని ఆమె తప్పుబట్టారు.“చంద్రబాబుకు మద్దతుగా సంఘీభావ యాత్ర చేపడితే తప్పేముంది. నాకు మనోధైర్యం కోసం పార్టీ శ్రేణులు యాత్ర చేపడితే తప్పేముంది. పార్టీ కార్యకర్తలు మా బిడ్డల్లాంటి వాళ్లు.. బాధలో ఉన్న అమ్మను కలిస్తే చర్యలు తీసుకుంటామని నోటీసులు ఇస్తారా?నన్ను కలవకూడదని చెప్పడానికి ఈ ప్రభుత్వానికి హక్కు ఎక్కడిది” అని ప్రశ్నిస్తూ భువనేశ్వరి ట్వీట్ చేశారు.

## స్కిల్ కేసు.. చంద్రబాబు బెయిల్ పిటిషన్‌పై విచారణ 19కి వాయిదా.

ఆంధ్ర ప్రగతి అమరావతి అక్టోబర్ 17 : స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబు బెయిల్ పిటిషన్‌పై హైకోర్టులో ఇవాళ విచారణ జరిగింది. తదుపరి విచారణను కోర్టు ఈ నెల 19కి వాయిదా వేసింది.మరోవైపు చంద్రబాబు ఆరోగ్య పరిస్థితిపై విజయవాడ ఏసీబీ కోర్టు విచారణ చేపట్టింది. చంద్రబాబు తరఫు లాయర్ల పిటిషన్‌పై కౌంటర్ దాఖలు చేయాలని సీఐడీని ఆదేశించింది.





## జాతీయ అవార్డులు అందుకున్న టాలీవుడ్.

ఆంధ్ర ప్రగతి న్యూఢిల్లీ అక్టోబర్ 17: భారతీయ చలనచిత్రసీమ ఎంతో ప్రతిష్టాత్మకంగా భావించే జాతీయ అవార్డులను ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ 69వ జాతీయ పురస్కారంలో తెలుగు నటులు, టెక్నీషియన్స్ సత్తా చాటారు.సంగీతం, సాహిత్యం, ఫైట్స్, డాన్స్, యాక్టింగ్, దర్శకత్వం, నిర్మాణం.. ఇలా ప్రతి ముఖ్య క్యాటగిరిలో తెలుగు సినిమా అవార్డుని అందుకొని జయహో అనిపించింది. ఇక ఎన్నో ఏళ్లగా ఒక కలలా ఉన్న ఉత్తమ నటుడు అవార్డుని అల్లు అర్జున్ గెలుచుకోవడం అందర్నీ సంతోష పరిచింది.కాగా ఈ అవార్డుల ప్రధానోత్సవం నేడు దేశరాజధాని ఢిల్లీలో ఘనంగా జరిగింది. విజేతలు అందరూ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతులు మీదుగా తమ అవార్డులను అందుకున్నారు. ఉత్తమ నటుడిగా అల్లు అర్జున్, ఉత్తమ సంగీత దర్శకుడు క్యాటగిరీలో దేవిశ్రీప్రసాద్ (పుష్ప సాంగ్స్), కీరవాణి (%===% నేపధ్య సంగీతం), ఉత్తమ గాయకుడుగా కాలభైరవ (కొమరం భీముడో), ఉత్తమ డాన్స్ కొరియోగ్రాఫర్ ప్రేమ్ రక్షిత్ (RRR), ఉత్తమ పాపులర్ ఫిల్మ్ RRR, ఉత్తమ స్పెషల్ ఎఫెక్ట్స్ వి శ్రీనివాస్ మోహన్ (RRR), ఉత్తమ లిరిక్ రైటర్ చంద్రబోస్ (కొండపోలం మూవీ), ఉత్తమ స్టంట్ మాస్టర్ కింగ్ సోలొమాన్ (RRR), ఉత్తమ ఫీచర్ ఫిల్మ్ ఉప్పెన, ఉత్తమ ఫిల్మ్ క్రిటిక్ 'పురుషోత్తమ చార్యులు'.. ఈ క్యాటగిరీల్లో తెలుగుకి జాతీయ పురస్కారం అందింది.

## చంద్రబాబు క్వాష్ పిటిషన్ పై తీర్పు రిజర్వు.



ఆంధ్ర ప్రగతి న్యూఢిల్లీ అక్టోబర్ 17: స్కిల్ డెవలప్మెంట్ కేసును కొట్టేయాలని కోరుతూ మాజీ సీఎం చంద్రబాబునాయుడు దాఖలు చేసిన స్పెషల్ లీవ్ పిటిషన్ పై తీర్పును సుప్రీంకోర్టు ధర్మాసనం రిజర్వ్ చేసింది......వర్చువల్గా హరీష్ సాల్వే వాదనలు

చంద్రబాబు తరపున సీనియర్ న్యాయవాది హరీష్ సాల్వే వర్చువల్గా వాదనలు వినిపించారు. చట్టసవరణను ముందు నుంచి వర్తింపజేసే అంశంపై పలు తీర్పులను ఉటంకిస్తూ వాదనలు వినిపించారు. ఈ సందర్భంగా 2019 నాటి 'శాంతి కండక్టర్స్' కేసు, 1964 నాటి రతన్లాల్ కేసును ప్రస్తావించారు. “ఎన్నికల ముందు రాజకీయ కక్ష సాధింపులకు అవకాశం ఉంటుంది. రాజకీయ కక్ష సాధింపులను నిరోధించేందుకు 17ఏ ఉంది. సెక్షన్ 17ఏ లేకపోతే రాజకీయంగా వేధించే అవకాశం ఉంటుంది. ఆధారాల సేకరణ కూడా సరైన పద్ధతిలో జరుగుతుందన్న నమ్మకం లేదు. రిమాండ్ రిపోర్టు, కౌంటరు అఫిడవిట్లు మొత్తం ఆరోపణలతో నిండి ఉన్నాయి. విపక్ష నేతలను విచారించడం తమ హక్కుగా ప్రభుత్వం భావిస్తోంది. మొదట్లో ఎఫ్ఎస్ఐఆర్లో చంద్రబాబు పేరులేదు. రిమాండ్ సమయంలో ఆయన పేరు చేర్చారు....ఈ కేసులో చాలా మంది అధికారులను

విచారించామని సీఐడీ చెప్పింది. కానీ, ఒక్కరికి కూడా 17ఏ నిబంధన కింద అనుమతి తీసుకోలేదు. నిబంధనలు పాటించలేదనడానికి ఇదే పెద్ద నిదర్శనం. న్యాయ సమీక్ష జరిగితే కేసు మొత్తం మూసేయాల్సిన పరిస్థితి. జీఎస్టీ చెల్లింపుల విషయాలను ప్రభుత్వానికి ముడిపెడుతున్నారు. ప్రభుత్వం తరపున జరిగిన అవినీతిగా చూపుతున్నారు. దేన్ని దేనితో ముడిపెడుతున్నారో అర్థం కాని పరిస్థితి. 2021లో మళ్లీ విచారణ ప్రారంభించి ఆధారాల కోసం వెతుకుతున్నారు. %జ% ఎలాంటి పరిస్థితుల్లోనైనా 17ఏ వర్తిస్తుంది. 73 ఏళ్ల వయస్సు ఉన్న చంద్రబాబు 40 రోజులుగా జైలులో ఉన్నారు. కోర్టు సెలవుల దృష్ట్యా దయ చేసి చంద్రబాబుకు మధ్యంతర బెయిల్ ఇచ్చే అంశాన్ని పరిశీలించండి. కోర్టుకు అవసరమైతే లిఖితపూర్వక వాదనలు సమర్పిస్తాం” అని సాల్వే తెలిపారు. సాల్వే విజ్ఞప్తిని అంగీకరించిన సుప్రీంకోర్టు ధర్మాసనం స్కిల్ డెవలప్మెంట్ కేసులో తీర్పును రిజర్వ్ చేసింది.

## తెలంగాణ ఎన్నికల్లో టీడీపీ అన్ని సీట్లలో పోటీ చేయదట!

### - విజయసాయిరెడ్డి వ్యంగ్యం



తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో తమకు పట్టున్న 87 స్థానాల్లో అభ్యర్థులను బరిలో దింపుతున్నామని తెలంగాణ టీడీపీ చీఫ్ కాసాని జ్ఞానేశ్వర్ చెప్పిన సంగతి తెలిసిందే. దీనిపై వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి స్పందించారు. తెలంగాణ ఎన్నికల్లో టీడీపీ అన్ని సీట్లలో పోటీ చేయదట... అభ్యర్థులు దొరకడంలేదని అనుకోవాలా? అంటూ వ్యంగ్యం ప్రదర్శించారు. “87 సీట్లలో మాత్రమే అభ్యర్థులను నిలబెడతామని అక్కడి పార్టీ అధ్యక్షుడు ప్రకటించారు. తెలంగాణ ప్రాంతానికి కూడా చంద్రబాబు తొమ్మిదేళ్లు సీఎంగా ఉన్నారు. ఏపీలో పచ్చ పార్టీ పరిస్థితి ఇంకా దారుణంగా ఉంది” అని విజయసాయిరెడ్డి తెలిపారు

# జల జీవన్ మిషన్ కింద ఇంటింటికి కొళాయి కనెక్షన్లు ఇవ్వండి.

### -పంచాయతీరాజ్, ఆర్డబ్ల్యుఎస్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్



ఆంధ్ర ప్రగతి నంద్యాల, అక్టోబర్ 17:
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోన్న ప్రాధాన్యత భవన నిర్మాణ పనుల్లో నిర్లక్ష్యం చేసి జాప్యం చేస్తే సంబంధిత ఇంజనీరింగ్ అధికారులపై కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ పంచాయతీరాజ్ ఇంజనీర్లను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో ప్రాధాన్యత భవనాల ప్రగతి, జల జీవన్ మిషన్ అభివృద్ధి పనులపై సంబంధిత ఇంజనీరింగ్ అధికారులతో కలెక్టర్ సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ జిల్లాలో ప్రారంభించిన గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, వైయస్సార్ హెల్త్ క్లినిక్ లు తదితర ప్రాధాన్యత భవనాల నిర్మాణ పనుల్లో ఆలస్యం చేసి నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత ఇంజనీరింగ్ అధికారులపై కఠిన చర్యలు తప్పన్నారు. నిర్మాణాల పురోగతిపై ప్రతివారం చీఫ్ సెక్రటరీ సమీక్షిస్తున్న నేపథ్యంలో నిర్దేశిత లక్ష్య ప్రగతిపై పూర్తిస్థాయి దృష్టి సారించి నిర్మాణ పనుల్లో వేగం పెంచి పూర్తి చేయాలన్నారు. మండలాల వారీగా నిర్మాణ ప్రగతి శాతం తక్కువగా ఉన్న ఇంజనీర్లు వచ్చే సమావేశానికి ఆశించిన ప్రగతి కనపరచకపోతే సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి ఉంటుందని కలెక్టర్ తెలిపారు. ఇప్పటివరకు 239 గ్రామ సచివాలయాలు,155 రైతు భరోసా కేంద్రాలు, 70 విలేజ్ హెల్త్ క్లినిక్ భవనాలను సంబంధిత శాఖలకు స్వాధీనం చేశామని పంచాయతీరాజ్ శాఖ ఎస్.ఈ రామ్మోహన్ కలెక్టర్ కు నివేదించారు.
జలజీవన్ మిషన్ పథకం కింద ఇంటింటికి కొళాయి పనులు పూర్తి చేయండి: జిల్లా కలెక్టర్
జలజీవన్ మిషన్ పథకం కింద ఈ నెలాఖరుకు కేటాయించిన 5,254 ఇంటింటికి కులాయి నిర్మాణ పనులను పూర్తిచేయాలని సంబంధిత ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీరింగ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఇందుకు సంబంధించిన మొత్తం 21.53 కోట్ల ఆర్థిక లక్ష్యాన్ని కూడా అప్లోడ్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. మంజూరు చేసిన పనులకు టెండర్ల ప్రక్రియ పూర్తి చేసి పనులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. సిపిడబ్ల్యూఎస్ స్కీముల పనితీరు మెరుగు పరచడంతో పాటు మరమ్మతులకు గురి అయిన అన్ని చేతి బోర్లను రిపేర్ చేయించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి 15 రోజులకు అన్ని ఓ హెచ్ ఎస్ ఆర్ ఎస్ ట్యాంకులను శుభ్రం చేయడంతో పాటు క్లోరినేషన్ చేయించాలన్నారు. ఎంపీ లాడ్స్, గడపగడపకు మన ప్రభుత్వం జిల్లా పరిషత్ నిధుల కింద మంజూరైన పనులను వెంటనే పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. జల్ జీవన్ స్వచ్ఛ సర్వేక్షణ్ నివేదికలో జిల్లా ర్యాంక్‌ను మెరుగుపరచేందుకు ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీరింగ్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.
ఈ సమావేశంలో ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఇ మనోహర్, పంచాయతీరాజ్ ఆర్డబ్ల్యూఎస్ డిఈలు, ఎఇలు తదితరులు పాల్గొన్నారు.

# మొదటి పక్షి సర్వే ప్రారంభంలో... పక్షుల సర్వే విజయవంతం.

### -నంద్యాల జిల్లా అటవీ అధికారి వినీత్ కుమార్ వెల్లడి.





ఆంధ్ర ప్రగతి శిరివెళ్ల, అక్టోబర్ 17: నల్లమల అటవీ మొదటి పక్షి సర్వేను నంద్యాల జిల్లా అటవీ అధికారి వినీత్ కుమార్ (ఐ ఎఫ్ యస్), రూపక్ యాదవ్ ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా ఆంధ్రప్రదేశ్‌లో మొట్టమొదటిసారిగా సహజసిద్ధమైన నల్లమల అడవిలో రెండు రోజుల 'పక్షి సర్వే' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ బర్డ్ సర్వే కోసం 150కి పైగా దరఖాస్తులు వచ్చాయి. నాగార్జునసాగర్ శ్రీశైలం టైగర్ రిజర్వ్ భారతదేశంలోని అతిపెద్ద టైగర్ రిజర్వ్ మరియు అనేక వన్యప్రాణుల జాతులకు నిలయం.
ఈ సందర్భంగా డి ఎఫ్ వో వినీత్ కుమార్ మాట్లాడుతూ.కేవలం రెండు సెషన్లలో సుమారు 100 పక్షి జాతులు ఉన్నాయనీ, కార్యక్రమం విజయవంతమైందన్నారు. మేము భవిష్యత్తులో కార్యక్రమాలను విస్తరించి, కొనసాగించాలని ఆశిస్తున్నామని చెప్పారు. అనంతరం రూపక్ (కో-ఆర్డినేటర్) మాట్లాడుతూ, "నల్లమలలో ప్రజల భాగస్వామ్యంతో జరిగిన మొదటి పక్షుల సర్వే ఇది. ఫలితాలు అద్భుతంగా ఉన్నాయన్నారు.
దసరా తర్వాత మరిన్ని కార్యక్రమాలను ప్రారంభించబోతున్నాం" ప్రజలు తమ అందమైన అడవి మరియు వన్యప్రాణుల గురించి తెలుసుకోవాలని చెప్పారు. '1వ బర్డ్ సర్వే' మరియు నేచర్ వాక్ కార్యక్రమాన్ని 14వ తేదీ (శనివారం) మరియు 15వ తేదీ (ఆదివారం) అక్టోబర్ 2023లో నల్లమల జంగిల్ క్యాంప్, ఎకోటూరిజం పాచెర్ల వద్ద నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నంద్యాల ఎంపీ శ్రీ పోచ బ్రహ్మానంద రెడ్డి కూడా పాల్గొని రూపక్ మరియు అటవీ శాఖ చేపట్టిన చొరవను అభినందించారు. ప్రోగ్రామ్ ముగింపులో పాల్గొనేవారికి ధృవపత్రాలు అందించబడతాయి.
ఈకార్యక్రమంలో ఫారెస్ట్ రేంజ్ అధికారి ఈశ్వరయ్య, సెక్షన్ అధికారి ఎల్లమ్మ, ఫారెస్ట్ బీట్ అధికారి అర్షద్, రామారావు, పరమేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు భరోసా ముఖ్యమంత్రి సహాయనిధి... ఎమ్మెల్యే శిల్పా రవిరెడ్డి.



ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 17:
ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు భరోసా నిస్తుందని నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిరెడ్డి అన్నారు. మంగళవారం నంద్యాల ఎమ్మెల్యే స్వగృహంలో ముఖ్యమంత్రి సహాయనిధికి అర్హులైన లబ్ధిదారులు నంద్యాల నియోజకవర్గ పరిధిలో ఉన్న వారికి మొత్తం 4.85000/రూపాయలు అందులో షేక్ హమద్ భాను 50.000/టెక్కం హేమలత 65,000/ మంటి హుషేని 65,000/ కొనుదుల లాలితమ్మ 75,000/ బోరెడ్డి రాజేశ్వరి 60,000/ సిరియపు రెడ్డి వీరాదేవి 1,70,000/ రూపాయల విలువ గల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిల్పా రవిరెడ్డి మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ పథకంలోనికి రాని రోగాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి సహాయం చేయడం జరుగుతుంది. అంతేకాకుండా అనేక రోగాలకు ఆపరేషన్లను నిర్వహించడం జరిగిందని తెలిపారు. పేదవారి ఆరోగ్యానికి, జీవితాలకు అండగా నిలుస్తానని చెప్పిన సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మాటకు కట్టుబడి లబ్ధిదారులకు సీఎం సహాయనిధి నుండి ఆర్థిక బోరాసాన్ని కల్పిస్తున్నాడని తెలిపారు. ఆరోగ్యశ్రీలో 1000కి పైగా రోగాలను చేర్చడం జరిగిందని, అంతేకాకుండా మిగతా రోగాలకు సీఎంఆర్ఎఫ్ నుండి సహాయమందించడం జరుగుతుందన్నారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎమ్మెల్యే శిల్పా రవిరెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బెస్త సంఘం డైరెక్టర్ చంద్రశేఖర్, దేశం సుధాకర్ రెడ్డి కౌన్సిలర్స్ మేష చంద్రశేఖర్ , బాసిద్ ,కిరణ్ కుమార్, టివి రమణ,గాన్ని కరీం ,ఆంధ్ర మెడికల్ రమేష్, రామ సుబ్బారెడ్డి ,కాసిం, శివనాగిరెడ్డి, రామారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# బీహార్‌లో మరో రైలు ప్రమాదం..

బక్సర్, అక్టోబర్ 17
బీహార్‌లోని బక్సర్‌లో వారం తిరగక ముందే మరో రైలు ప్రమాదా నికి గురైంది. సోమవారం రాత్రి బక్సర్ పట్టణంలో ఓ గూడ్స్ రైలు పట్టాలు తప్పింది. గూడ్సు రైలు దీన్ దయాళ్ ఉపాధ్యాయ్ జంక్షన్ నుంచి బక్సర్ మీదుగా ఫతుహాకు వెళ్తుండగా బక్సర్‌లోని దమ రౌన్ స్టేషన్ వద్ద ఈ ఘటన జరిగింది. సమాచారం అందుకున్న రైల్వే అధికారులు ఘటనాస్థలికి చే రుకుని పరిస్థితిని సమీక్షించారు. పట్టాలు తప్పిన కోచ్‌ను అక్కడి నుంచి తరలించి, రైల్వే లైన్‌ను స రిచేయడానికి సిబ్బంది కష్టపడుతున్నారు. కాగా, ఈ ప్రమాదానికి గల కారణాలను గురించి అధికా రులు ఎలాంటి సమాచారం ఇవ్వలేదు. ఈ నెల 11న బక్సర్ జిల్లా రఘునాథ్‌పూర్ రైల్వే స్టేషన్ స మీపంలో నార్త్ ఈస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలు పట్టాలు తప్పిన విషయం తెలిసిందే. బుధవా రం రాత్రి 9.53 గంటలకు రఘునాథ్‌పూర్ సమీపంలో ఢిల్లీలోని ఆనంద్ విహార్ నుంచి అస్సాంలోని కామాఖ్య జంక్ష న్‌కు వెళ్తున్న నార్త్ ఈస్ట్ ఎక్స్‌ప్రెస్‌లోని 21 బోగీలు పట్టాలు తప్పాయి . ఈ దుర్ఘటనలో నలుగురు ప్రయాణికులు మృతి చెందారు. మరో 70 మంది గాయపడ్డారు.



# చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ భువనేశ్వరికి మద్దతు తెలిపిన బీసీ సగరులు.

ఆంధ్ర ప్రగతి రాజమండ్రి అక్టోబర్ 17:
మంగళవారం నాడు రాజమండ్రిలో తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు కొల్లు రవీంద్ర, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు ఎన్ఎండి ఫరూక్ , నంద్యాల మాజీ ఎమ్మెల్యే, టిడిపి పార్టీ ఇంచార్జ్ భూమా బ్రహ్మానంద రెడ్డి, జిల్లా అధ్యక్షుడు మల్లెల రాజశేఖర్ , ఎన్ఎండి ఫిరోజ్, రాష్ట్ర టిడిపి బీసీ సగర ఉప్పర కన్వీనర్ జంపన వీర శ్రీనివాస్ పిలుపుమేరకు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు ఖండిస్తూ రాజమండ్రి లో శ్రీమతి భువనేశ్వరి సహకారంతో తెలుగుదేశం పార్టీ నాయకులు నందమూరి రామకృష్ణ బాబుతో టిడిపి సగర సాధికార సమితి కన్వీనర్ సురేష్ కుమార్ ఆధ్వర్యంలో నారా చంద్రబాబు నాయుడు సతీమణి శ్రీమతి భువనేశ్వరి కి సంఘీభావం తెలియచేసామన్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా తెలుగుదేశం పార్టీ బీసీ సగర (ఉప్పర) సాధికారత కన్వీనర్ ఉప్పరి సురేష్ కుమార్, సోషల్ మీడియా సోషల్ మీడియా కోఆర్డినేటర్ రవికుమార్, గజ్జల గణేష్ , శ్రీశైలం సాధికారిక కమిటీ మెంబర్ విజయకుమార్, పాణ్యం కమిటీ మెంబర్లు సుజాత%డ% రామ గిడ్డయ్య, వెంకటరాముడు, రామకృష్ణ తదితరులు పాల్గొనడం జరిగింది.

# జగనన్న ఆరోగ్య సురక్ష.. ప్రజల ఆరోగ్యానికి శ్రీరామరక్ష!

### - ఎంపీపీ బుడ్డా రెడ్డి యశస్విని



ఆంధ్ర ప్రగతి మహానంది అక్టోబర్ 17:
ఈరోజు మహానంది మండలం, యు.బొల్లవరం గ్రామంలో మహానంది మండల అధ్యక్షురాలు బుడ్డా రెడ్డి యశస్విని ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు, ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ... దీర్ఘకాలిక రోగులు, గర్భిణులు, బాలింతలు, నవజాత శిశువులు, పిల్లలు, యువత.. ఇలా ప్రతి ఒక్కరి ప్రజల ఆరోగ్య అవసరాలను గుర్తించి వాటిని కచ్చితంగా పరిష్కరించేలా జగనన్న ప్రభుత్వం ఏర్పాటు చేస్తోందని, ఈ ఆరోగ్య సురక్ష ప్రజలకు శ్రీరామరక్ష అని తెలిపారు..ఈ కార్యక్రమంలో భాగంగా జెడ్పిటిసి మహేశ్వర్, ఎంపీడీవో శివ నాగ జ్యోతి, ఎమ్మార్వో జనార్దన్ శెట్టి, స్థానిక ఎంపీటీసీ, సర్పంచ్, వైద్య సిబ్బంది మరియు వైఎస్సార్సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# ఘనంగా శ్రీకృష్ణదేవరాయల వర్ధంతి.



శిరివెళ్ల అక్టోబర్ 17: మండల కేంద్రంలోని పెద్దమ్మమూరి సమీపంలో ఉన్నటువంటి ఉల్లి వెంకటసుబ్బయ్య కార్యాలయంలో శ్రీకృష్ణదేవరాయ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఉల్లి వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ, శ్రీకృష్ణదేవరాయల పాలనను ప్రస్తుత రాజకీయ నాయకులకు ఆదర్శం కావాలని, రాయల కాలంలో అప్పటి పరిపాలన, ప్రజా సంక్షేమం, సంస్కరణలు భావితరాలకు స్ఫూర్తి దాయకమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఉల్లి రాంగురప్ప,సంగ వెంకట రమణ, కరవేముల పరమేష్, మంగలి వెంకటసుబ్బయ్య, చాకలి మద్దిలేటి, ఇతర ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# శరన్నవరాత్రుల విశిష్టత

### -రోజుకో అలంకారంలో అమ్మవారికి పూజలు

విజయవాడ,అక్టోబర్17
మార్కండేయ మహర్షి అమ్మవారిని ఎలా ఆరాధించాలి అని అడగడంతో బ్రహ్మ ఇలా వివరించాడట. ప్రథమంశైలపుత్రిణి, ద్వితీయం బ్రహ్మచారిణి తృతీయం చంద్రఘంటేతి, కూష్మాంతేతి చతుర్థామ్॥పంచమం స్కంధమాతేతి షష్ఠమం కాత్యాయనీ తిచ సప్తమం కాళరాత్రంచ, మహాగౌరేతి చాష్టమం నవమం సిద్ధితి ప్రోక్త, నవదుర్గ ప్రకీర్తిత॥ శరన్నవరాత్రుల్లో అమ్మవారిని రోజుకో విధంగా పూజించడం ఆనవాయితీ.రోజుకో అవతారం, రోజుకో ప్రసాదం, రోజుకో రంగు చీరలతో పూజలు చేయడం అవసరం. దీన్ని ద్వార సకల దోషాలు పోతాయని పండితులు చెబుతారు. దేవీ నవరాత్రులు సంవత్సరంలో చాలాసార్లు జరుగుతాయి..కానీ శరదృతువులో వచ్చే నవరాత్రులు శ్రేష్టమైనవి ఎందుకంటే...::దేవతలకు ఒక రోజు ? మానవులకు ఒక సంవత్సరం.. ఒక సంవత్సరం లో దేవతలకు ఉత్తరాయణం పగలు అయితే దక్షిణాయణం రాత్రి అవుతుంది..రోజు లో ప్రతి మూడు గంటలకు ఒక ఝాముగా పరిగణిస్తాం ఇందులో వేకువ ఝాము అత్యంత విశిష్టమయినది అందుకే ఆ కాలాన్ని బ్రహ్మ ముహూర్తం అంటాము.. ఈ బ్రహ్మ ముహూర్తంలో తలపెట్టిన పనులేవైనా దిగ్విజయంగా పూర్తి అవుతాయి...అలాగే మన ఒక సంవత్సరకాలం దేవతలకు ఒక రోజు అనుకున్నాం కదా ..శరదృతువు దేవతలకు వేకువఝాములాంటిది... రోజులో వేకువ ఝాము ఎంత శ్రేష్టమో సంవత్సరంలో ఈ శరదృతువు అంత శ్రేష్టం.. శరదృతువులో వచ్చే ఈ పండుగ మరియు .. ఈ దసరా నవరాత్రులలో అమ్మవారిని సేవించడం అత్యుత్తమం... శరదృతువులో వస్తుంది కాబట్టి 'శరన్నవరాత్రులు' అంటారు. ఈ ఋతువులో వర్షాకాలం ముగిసి చలికాలం మొదలవుతుంది. ఈ సమయంలో వాతావరణంలో కలిగే మార్పులు అనేక రోగాలకు కారణమవుతాయి. అందుకే ఈ అశ్వయుజ శుద్ధ పాడ్యమినుండి నవమి వరకు శక్తి ఆరాధన పేరుతో ప్రజలంతా శుచిగా, శుభ్రంగా ఉండి ఎలాంటి రోగాల దరిజేరవన్నది ఈ నవరాత్రి వేడుకల వెనుక ఉన్న చరిత్ర.

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు పెరగాలి.

## -పెండింగ్లో ఉన్న నాడు నేడు కింద చేపట్టిన పనులు పూర్తి కావాలి.

## -సంబంధిత విద్యా, వైద్య అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్

ఆంధ్ర ప్రగతి నంద్యాల, అక్టోబర్ 17:
ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సామాజిక ఆరోగ్య కేంద్రాల్లో నెలవారీ కేటాయించిన లక్ష్యం మేరకు గర్భిణులు ప్రసవం అయ్యేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ వైద్యాధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో వైద్య, విద్యాశాఖల ప్రగతిపై కలెక్టర్ సమీక్ష సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్వో డా. వెంకటరమణ, డిసిహెచ్ఎస్ కోఆర్డినేటర్ డా.జఫ్రుల్లా, డీఈవో సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ నెలవారీ లక్ష్యం మేరకు ప్రభుత్వ ఆసుపత్రులలోనే గర్భిణులకు ప్రసవాలు జరిగేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని వైద్యాధికారులను ఆదేశించారు. దీబగుంట్ల, టంగుటూరు పీహెచ్సీలలో జీరో డెలివరీలు చూపించడంపై కలెక్టర్ అసహనం వ్యక్తం చేస్తూ కేటాయించిన లక్ష్యాలను తు.చ తప్పకుండా సాధించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో సెప్టెంబర్ మాసానికి సంబంధించి 255 డెలివరీల లక్ష్యం కాగా 136 మాత్రమే చేశారన్నారు. డోన్



ఏరియా ఆసుపత్రిలో ముగ్గురు గైనకాలజిస్టు ఉన్నప్పటికీ డెలివరీ లక్ష్యాన్ని సాధించడంలో విఫ్లమయ్యారని కలెక్టర్ ప్రశ్నించారు. అక్టోబర్ మాసానికి సంబంధించి కేటాయించిన లక్ష్యాన్ని పూర్తిస్థాయిలో సాధించాలని మెడికల్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవమైన గర్భిణులను తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ ద్వారా ఇంటికి చేర్చేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సంబంధిత కోఆర్డినేటర్ అధికారిని కలెక్టర్ ఆదేశించారు. అర్హులైన ప్రతి రోగికి ఆరోగ్యశ్రీ కింద సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ రూపేంద్రనాథ్ రెడ్డిని కలెక్టర్ ఆదేశించారు. రక్తహీనతతో బాధపడుతున్న మహిళలకు, చంటి పిల్లలకు ఐరన్ ఫోలిక్ టాబ్లెట్ల పంపిణీకి చర్యలు తీసుకోవాలని వైద్యాధికారులను సూచించారు.నాడు నేడు నిర్మాణ పనులు, పెండింగ్ జిఈఆర్ సర్వే పూర్తి చేయండి: జిల్లా కలెక్టర్
నాడు నేడు కింద పెండింగ్లో ఉన్న నిర్మాణ పనులు వెంటనే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సంబంధిత ఎంఈఓ, పాఠశాల ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. బడి బయట ఉన్న పిల్లలు (గ్రాస్ ఎన్రోల్మెంట్ సర్వే)కు సంబంధించి నంద్యాల అర్బన్ లో 121 మంది పిల్లలు, బనగానపల్లెలో 66 మంది, సంజామల, పాములపాడు మండలాలలో రెండు నెలల నుండి సర్వే పెండింగ్లో ఉందని వెంటనే క్లియర్ చేసేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

# రాయలసీమ రైతులను మోసం చేసిన సీఎం జగన్.

ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 17:
రాయలసీమ ప్రాంతానికి చెందినసీఎం జగన్ మోహనరెడ్డి కృష్ణా నీటి వాడుకలో సీమకు అన్యాయం జరుగుతున్న స్పందించక పోవడం దారుణమని నంద్యాల మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి విమర్శించారు.నంద్యాల పట్టణంలోని తన నివాస గృహంలో విలేకరులతో మాట్లాడారు.ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలో కృష్ణనది జలాలను 511 టీఎంసీ లను ఆంధ్రాకు,299 టీఎంసీ లు తెలంగాణకు కేటాయించారు.అయితే ఆంధ్రాలో పోలవరం జాతీయ ప్రాజెక్టును నిర్మిస్తున్నందున కృష్ణా, ప్రకాశం బ్యారేజ్ లో మిగులు 80టీఎంసీలను,కర్ణాటకకు 21 టీఎంసీలను, మహారాష్ట్రకు 14 టీఎంసీలను కేటాయించి సీమకు అన్యాయం చేశారు. మళ్ళీ ఇప్పుడు 80టీఎంసీలలో ఎగువ రాష్ట్రాలకు 35టీఎంసీలు పోను మిగిలిన 45టీఎంసీలను పునః పంపిణి చెయ్యాలని తెలంగాణ ప్రభుత్వం కేంద్రాన్ని కోరింది.45టీఎంసీలలో సగం నీటిని కేటాయించాలని తెలంగాణ ప్రభుత్వం కేంద్రాన్ని కోరింది.పోలవరం నిర్మాణానికి '7'మండలాలను ఇచ్చాము కాబట్టి మాకు నీటి కేటాయింపులు చేయాలనీ చాలా కాలం నుండి కోరుతుంది.అయితే




ఇప్పటి వరకు స్పందించిన కేంద్రం ఇప్పుడు సీఎం జగన్మోహనరెడ్డి ఢిల్లీలో వున్న సమయంలో కృష్ణా జలాలను సమీక్సించమమని జీవో విడుదల చేసింది. కృష్ణా జలాల పంపిణీ వల్ల సీమ రైతులు తీవ్రంగా నష్ట పోతారని తెలిసి కూడా సీఎం జగన్మోహనరెడ్డి నోరు మెదపక పోవడం దారుణం.అంబటి రాంబాబు ఈ జివో పై సుప్రీం కోర్టుకు పోతామని హడావుడి చేశారు.కానీ ఆచరణలో మాత్రం చేయలేదు.తెలంగాణ ప్రభుత్వం ఈ విషయం పై ఆంధ్ర కంటే ముందే కెవియట్ పిటిషన్ వేసింది. ఆంధ్ర ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణి వల్ల స్టే వచ్చే అవకాశాలు కూడా లేకుండా పోయాయి.సీమ రైతులకు సాగు నీటి విషయంలో అన్యాయం జరుగుతున్న అధికార పార్టీ ప్రజాప్రతినిధులు స్పందించకపోవటం సిగ్గు చేటు.ఇప్పటికైనా రైతులకు అన్యాయం జరగకుండా కేంద్రం సంబందిత అధికారులతో చర్చలు జరపాలి. లేకపోతే ప్రస్తుత అధికార పార్టీ నాయకులు సీమ ద్రోహులుగా మిగిలి పోతారు. ఈ కార్యక్రమంలో రైతులు సంఘం నాయకులు బాలీశ్వర్ రెడ్డి,గోపాల్ రెడ్డి,రవి బాబు,గురునాధ్ రెడ్డి,మహేంద్ర రెడ్డి,పెద్దకొట్టాల కొండా రెడ్డి,లాయర్ మనోహర్ రెడ్డి,మరియు రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కృష్ణ మిగులు జలాల వివాదం పై కేంద్రం తీసుకున్న నిర్ణయాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 17:
స్థానిక ప్రొద్దుటూరు పట్టణంలోని పాలిటెక్నికల్ కళాశాల నందు రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో
విద్యార్థులతో నిరసన చేయడం జరిగింది,
ఈ సందర్భంగా రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షులు జగన్ మాట్లాడుతూ,కృష్ణ జలాల వివాదాలపై ఏర్పాటైన బాచావత్ ట్రిబ్యునల్ తీర్పు ప్రకారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు 800 మహారాష్ట్రకు 560 టిఏంసి లు, కర్ణాటక కు 700 టిఏంసి లను ఆయా రాష్ట్రలోని ప్రాజెక్ట్ లావారీగా వినియోగించుకుంటూన్నాయని అదేవిధంగా ట్రిబ్యునల్ ఇచ్చిన తీర్పు ప్రకారం మిగులు జలాలను దిగువ రాష్ట్రలైనఉమ్మడి ఆంధ్రప్రదేశ్ వినియోగించుకువాలి,కానీ బ్రిజేష్ ట్రిబ్యునల్ కృష్ణా జలాల్లోని మిగులు జలాలను 448 టిఏంసి గా లెక్కగట్టి మూడు రాష్ట్రల మధ్య పంపిణి చేసిందని, దీని వలన రాయలసీమ లోని గాలేరు నగరి, హంద్రీ నీవా,తెలుగు గంగ,వెలుగోడు ప్రాజెక్ట్ లకు చుక్క నీరు కూడా అందె అవకాశం లేకుండా పోతుందని, రాయలసీమ లోని ఈ ప్రాజెక్ట్ లు మిగులు జలాల మీదా ఆధారపడి నిర్మించినవి అని వారు అన్నారు. అప్పటి ప్రభుత్వం బచ్చవత్ ట్రిబ్యునల్ తీర్పు ప్రకారమే మిగులు జాలాల ను దృష్టిలో పెట్టుకొని రాయలసీమ ప్రాజెక్ట్ లు కట్టరన్నారు. మిగులు జలాల వాడకం పై బ్రిజేష్ ట్రిబ్యునల్ తీర్పు అన్యాయంగా ఉందని సుప్రీం కోర్ట్ లో వాజ్యం నడుస్తున్నాయని అయితే ఈ సందర్భంలో తెలంగాణా లో ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని కేంద్ర మంత్రి వర్గం బ్రిజేష్ ట్రిబ్యునల్ తీర్పును అమలు చేయాలని నిర్ణయించడం రాయలసీమ కు మరణం శాశనం లాంటిదని వారు ఆవేదన వ్యక్తం చేశారు అన్నారు.రాయలసీమలో అతివృష్టి లేదా అనావృష్టి వల్ల వర్షాలు పడకపోవడం వలన రైతుల ఆత్మహత్యలకు విలయంగా మారిందని వారు ప్రాధేయపడ్డారు ఇప్పటికే వర్షపాతము తక్కువగ ఉండడం, సరైన సాగునీటి ప్రాజెక్ట్ లు లేకపోవడం వలన రాయలసీమలో కరువులతో రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, నీటి కొరత వలన వ్యవసాయం లేక, పరిశ్రమలకి నీటి లభ్యత లేక ఇక్కడ పరిశ్రమలు కూడా నెలకొల్పలేని పరిస్థితి లేదని వారన్నారు దీని వలన చదువుకున్న యువత సరైన ఉద్యోగాలు లేక వలసలు వెళుతున్నారని, ఈ ప్రాంతం లో 10%ష్ట్ర% టు పీహెచ్డీ చేసినవారు కూడా ఇక్కడ వర్షాలు లేక పంటలు పండక పరిశ్రమలు లేక గల్ఫ్ దేశాలకు ఇతర రాష్ట్రాలకు,కువైట్,సౌదియా,అరబ్,ఇరాక్ ,చెన్నై ,బెంగళూర్ హైదరాబాద్ కు ఉపాధి కోసం వలసలు వెళుతున్నరన్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు,ఇటువంటి సమస్యలను దృష్టిలో పెట్టుకొని ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వ%శీ%మంత్రి వర్గ నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలని లేని పక్షంలో రాయలసీమవ్యాప్తంగ ఆందోళనలు చేస్తామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఓ నాయకులు లింగమయ్య, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.






# జగనన్న ఆరోగ్యశ్రీ పేద ప్రజలకు వరం.

## -ఎమ్మెల్యే శిల్పారవిరెడ్డి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 17:
పేద వారి ఆరోగ్యం పట్ల చిత్త శుద్ధి ఉన్న ఏకైక ప్రభుత్వం వైఎస్సార్ ప్రభుత్వం మాత్రమేనని నిరూపించామని నంద్యాల శాసనసభ్యులు శిల్పారవి రెడ్డి పేర్కొన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా నంద్యాల మండలం కానాల గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిధిగా హాజరై ప్రారంభించారు. జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంప్ నందు గ్రామంలోని పేద ప్రజలకు వైద్యులు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. జగనన్న ప్రభుత్వంలో రాజకీయాలకు అతీతంగా, కుల, మతాలకు అతీతంగా పారదర్శక పాల అందించడం జరుగుతుందన్నారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... ముఖ్యమంత్రి జగన్ మోహన్రెడ్డి అధికారంలోకి రాకముందు ప్రజలకు ఇచ్చిన హామీలనే కాకుండా చెప్పని వాటిని కూడా అమలు చేస్తూ గాంధీజీ కలలు గన్న గ్రామ స్వరాజ్యాన్ని సాకారం చేస్తున్నారని అన్నారు. ప్రజల ముంగిటకే ప్రభుత్వం తీసుకువచ్చి గడపగడపకు మన ప్రభుత్వం ద్వారా ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయో లేదో అలాగే వారి యోగ క్షేమాలను, స్థానిక సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకొని అక్కడి క్కడే ప్రభుత్వ అధికారుచేత పరిష్కరించే కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందన్నారు. విద్య, వైద్య, రైతులకు అన్ని పథకాలు, పేద ప్రజలకు జగనన్న ఆరోగ్య సురక్ష, ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ ద్వారా అనేక వైద్య సేవలను అందిస్తున్నామని తెలిపారు. పేద ప్రజల పక్షాల నిలిచిన జగనన్న ప్రభుత్వానికి అండగా నిలవాలని రానున్న రోజుల్లో మరో సారి జగనన్న ప్రభుత్వం అధికారం చేపట్టాలని రాష్టనికి ఉజ్వల భవిషత్తును అందిస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. టీడీపీ నాయకులు అభివృద్ధి ఎక్కడ జరిగింది అన్న ప్రశ్నకు ప్రతి రోజు నంద్యాల నియోజకవర్గంలో జరిగిన, జరుగుతున్న అభివృద్ధిని తెలియజేస్తున్నామని పేర్కొన్నారు. నంద్యాలలో పేదలకు ఇచ్చే ఇళ్లపై, మెడికల్ కళాశాల ఏర్పాటు చేస్తుంటే ఆ స్థలాలపై కోర్టులకు వెళ్లిన టీడీపీ వారికి నంద్యాల నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి కనిపించడంలేదా అని సూటిగా ప్రశ్నించారు. అభివృద్ధి చేస్తున్నది వైఎస్సార్సీపీ ప్రభుత్వమని, అభివృద్ధిని అడ్డుకుంటున్నది. టీడీపీ నాయకులన్నది ప్రజలు గమనిస్తున్నారన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంప్లను ప్రజలు సద్వినియోగం చేసుకొని ఆరోగ్యంగా ఉండాలని కోరారు.
ఈ కార్యక్రమంలో రాష్ట్ర బెస్త సంఘం డైరెక్టర్ చంద్రశేఖర్, గ్రామ సర్పంచ్ దూదేకుల బాపమ్మ, వైసీపీ నాయకులు విజయశేఖర్రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి ,ఎంపీడీఓ సుగుణశ్రీ, వైద్యులు, ఏఎన్ఎంలు, ఐసీడీఎస్ సిబ్బంది, ఆశావర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

# వైసిపి ప్రభుత్వ పాలన పట్ల ప్రజలు హర్షం వ్యక్తం.

## - ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి

ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 17:
నంద్యాల మున్సిపాలిటీ పరిధిలోని 34 వార్డు బీసీ కాలనీలో 157 రోజు వార్డు ఇన్చార్జి జాకీర్ హుస్సేన్ ఆధ్వర్యంలోగడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే శిల్ప రవిచంద్ర కిషోర్ రెడ్డి పాల్గొన్నారు. ఎమ్మెల్యే గడప గడప తిరుగుతూ లబ్ధిదారులతో మమేకమై అందర్నీ ఆప్యాయంగా



పలకరిస్తూ జగనన్న ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించి వారికి సంక్షేమ పథకాల కరపత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిల్ప రవిరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి ఆదేశాల మేరకు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమానికి ఇంటింటా విశేష ఆదరణ లభిస్తుందని ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, లబ్ధిదారులకు సంబంధించిన పూర్తి సమాచారంతో బుక్లెట్స్తో లబ్ధిదారులకు ఇంటింటికీ వెళ్లి వివరించడం జరుగుతుందని ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో కష్టాలు తీరిన ఆనందం ప్రజల్లో కనిపిస్తోందని నియోజకవర్గంలో వైసిపి ప్రభుత్వ పాలన పట్ల ప్రజలు నూరు శాతం సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. రాబోవు కాలంలో మరింత మెరుగైన పాలన అందించేందుకు పనిచేసే ప్రభుత్వాన్ని ఆదరించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్నిసా, రాష్ట్ర దృశ్యకలాల డైరెక్టర్ సునీత అమృతరాజ్, మున్సిపల్ వైస్ చైర్మన్ లు గంగిశెట్టి శ్రీధర్, పంషావలి, నంద్యాల ఒకటో పట్టణ అధ్యక్షుడు పున్నా శేషయ్య ,మున్సిపల్ కౌన్సిలర్లు శాదిక్, కలాం భాష ,చంద్రశేఖర్, తబ్రీజ్ ,సమ్మద్, కోఆప్షన్ సభ్యులు సలాం ముల్లా, సచివాలయ కన్వీనర్ దాల్మిల్ అమీర్, వైసీపీ నాయకులు లక్ష్మీనారాయణ, కిరణ్ కుమార్ ,సోమశేఖర్ రెడ్డి, టీవీ రమణ, దేవనగర్ భాష, అమృతరాజ్ ,రహమతుల్లా, వార్డు వైసిపి నాయకు పులి ప్రకాష్ ,రవి, రంగస్వామి, షాకు బాయ్, ఎగ్బాల్, దస్తగిరి, షబ్బీర్ ,ఆలీషా, పెద్దన్న, సుధాకర్ ,మా భాష(మెరిభా) కృష్ణారెడ్డి, శివాజీ, గడ్డం వలి, సుధాకర్ మరియు మున్సిపల్ అధికారులు సచివాలయ సిబ్బంది వార్డు వాలంటీర్లు పాల్గొన్నారు.



ఆంధ్ర ప్రగతి
తెలుగు దినపత్రిక



## సంక్షోభంలో టిడిపిని నడిపే

# నాయకుడు ఎవరు..?

ఆంధ్ర ప్రగతి అమరావతి అక్టోబర్ 16: కురుక్షేత్ర యుద్ధానికి అంతా సిద్ధమైంది. తీరా యుద్ధం చేసే సమయానికి అర్జునుడు యుద్ధం చేయనని ఏవేవో కారణాలు చెబుతుంటాడు. ఈ సందర్భంగా శ్రీకృష్ణుడు అర్జునుడితో నీవు యుద్ధం నుండి పారిపోయావు అంటూ ప్రత్యర్థులు నీ గురించి ప్రచారం చేస్తున్నారని చెబుతాడు. బంధుమిత్రులు, నీ మీద అత్యంత గౌరవం ఉన్న వాళ్లు, నీ పేరు ప్రఖ్యాతుల మీద నమ్మకం ఉన్నవారు కూడా నీవు యుద్ధం చేయకపోవడం చూసి.. చులకన చేస్తారు. కాబట్టి యుద్ధం చేస్తావో లేక రణరంగం నుండి పారిపోయి లోకుల దృష్టిలో అప్రదిష్టపాలవుతావో నీ ఇష్టం.. ఆలోచించుకో" అని హితబోధ చేస్తాడు. ఇది ప్రస్తుతం టీడీపీ జాతీయ కార్యదర్శి నారా లోకేశ్ సహా టీడీపీ నాయకులకూ నూటికి నూరుపాళ్లు వర్తిస్తుంది!

టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడి అరెస్టు తర్వాత రాష్ట్రంలో పోరాటం చేయకుండా, గల్లీ వదిలి ఢిల్లీ లో నారా లోకేశ్ హడావుడి చేయడాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఆమోదించలేకపోతున్నారు. 40 ఇయర్స్ ఇండస్ట్రీ, అనేక ఆటుపోట్లు ఎదుర్కొన్న పార్టీ అని ఉత్తరకుమార ప్రగల్భాలు పలికే టీడీపీ నాయకులు చంద్రబాబు అరెస్టు తర్వాత దిశా -దశా లేకుండా అనాలోచితంగా వ్యవహరిస్తూ ప్రజల్లో చులకనై పోతున్నారు.

చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేశారన్న వాదన ప్రజల్లోకి వెళ్లడంతో ఆయనకు సానుభూతి కూడా వచ్చింది. కానీ, ఈ సానుభూతిని తమకు అనుకూలంగా మల్చుకోవడంలో టీడీపీ విఫలమైంది. ఎప్పుడయినా ఒక రాజకీయ పార్టీ సంక్షోభంలో ఉన్నప్పుడే నాయకుడికి తనను తాను నిరూపించుకునే అవకాశం కలుగుతుంది. 1984లో నాదేండ్ల భాస్కర్ రావు ఎపిసోడ్ సమయంలో, తన వ్యూహ రచనలతో టీడీపీని సంక్షోభం నుంచి బయటపడేసిన చంద్రబాబు ఎన్టీఆర్‌కి దగ్గరయ్యారు. ప్రతి విషయానికి తన మీదే ఆధారపడే పరిస్థితి తీసుకొచ్చారు. అక్కడి నుంచి చంద్రబాబు ఒక కొత్త శక్తిగా, తిరుగులేని నాయకుడిగా అవతరించారు. చంద్రబాబు అరెస్టుతో నాయకుడుగా తనను తాను నిరూపించుకునేందుకు వచ్చిన అవకాశాన్ని లోకేశ్ చేజేతులా వదులుకున్నారు.

మే 27, 2012 న వైఎస్ జగన్ జైలుకు వెళ్లినప్పుడు కొత్తగా ఏర్పడిన వైఎస్సార్సీపీలో సంక్షోభ పరిస్థితులు ఏర్పడకుండా, వైఎస్ విజయమ్మ, వైఎస్ షర్మిల పార్టీ బాధ్యతల్ని తమ భుజాలపైకి ఎత్తుకుని పార్టీకి కొత్తశక్తిని ఇవ్వడంతోపాటు దానికి దిశా దశా నిర్దేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 15 రోజుల పాటు విస్తృతంగా ఊరూ-వాడా తిరిగి ఉపఎన్నికల్లో 18 నియోజకవర్గాలకు 15 స్థానాలను ఒంటిచేత్తో గెలిపించారు. దాంతో పార్టీ నిలబడిరది. ఆ తర్వాత కూడా దాదాపు 15 నెలల పాటు జగన్ జైల్లోనే ఉండాల్సి వచ్చింది. అయినా మొక్కవోని ధైర్యంతో పోరాడుతూ వైఎస్ విజయమ్మ, వైఎస్ షర్మిలా ఢిల్లీ కి వెళ్లి లాయర్ల చుట్టూ తిరగకుండా ధైర్యంగా గల్లీలో పోరాటం చేశారు.

వైఎస్ షర్మిలా ఏ మహిళా చేయనంతగా, సాహసంతో రాష్ట్ర వ్యాప్తంగా 3 వేల కిలోమీటర్ల పాదయాత్ర చేశారు. వైఎస్ఆర్‌సీపీ గౌరవ అధ్యక్షురాలుగా వైఎస్ విజయమ్మ దీక్షలు, రాస్తారోకోలు చేస్తూనే, అసెంబ్లీలో ప్రజా సమస్యలపై తన గళాన్ని వినిపించడంతోపాటు, సమైక్య రాష్ట్రం కోసం కూడా ఆమరణ నిరాహారదీక్ష వంటి కార్యక్రమాలను చేపట్టి వైఎస్ఆర్‌సీపీని బ్రతికించారు.

ప్రస్తుతం ఇప్పుడు అచ్చం ఇలాంటి సంక్షోభ పరిస్థితినే ఎదుర్కొంటున్న టీడీపీలో మాత్రం ఆ పోరాట పటిమ, సమయస్ఫూర్తి కానరావడం లేదు. దీనికి తోడు దిశా-దశా లేకుండా పార్టీ వ్యవహరిస్తోంది.

చంద్రబాబు అరెస్టు తర్వాత లోకేశ్ ఢిల్లీ కి వెళ్లారు. ఒక రోజు, రెండు రోజులనుకుంటే సరే, రోజుల తరబడి ఆయన ఢిల్లీ చుట్టూ తిరగడం సమర్థనీయం కాదు. న్యాయవాదులతో సంప్రదింపుల పేరిట ఢిల్లీలో రోజుల తరబడి మకాం వేయాల్సిన అవసరం లేదు. చంద్రబాబు అరెస్టు న్యాయపరిధిలో ఉంది, కాబట్టి దాన్ని లీగల్ టీమ్‌కి అప్పగించి లోకేశ్ ప్రజాక్షేత్రంలోకి వెళ్లుంటే పరిస్థితులు మరోలా ఉండేవి. నాయకుడిగా తనను తాను నిరూపించుకోవడానికి వచ్చిన ఈ సదవకాశాన్ని ఆయనే జారవిడుచుకున్నారు.

యువగళం మధ్యలో ఆపేయడం లోకేశ్ చేస్తున్న అతిపెద్ద తప్పు. పాదయాత్ర చేస్తే, మధ్యలో ఆపి అరెస్టు చేస్తే, మహా అయితే, జైలుకు వెళ్తారు. కానీ, యువగళం ద్వారా ప్రజా నాయకుడిగా ఎదిగేందుకు వచ్చిన సువర్ణవకాశాన్ని లోకేశ్ జారవిడుచుకుంటున్నారు. 16 నెలలు జైలులో ఉండి వచ్చిన వారం రోజుల్లోపే జగన్ లోటస్ పాండ్ వద్ద సమైక్యాంధ్ర కోసం దీక్ష చేశారు. జైలు నుంచి వచ్చేనాటికి ఎన్నికలకు ఆరు నెలలే ఉండటంతో, ఆ ఆరు నెలలూ ఊరూవాడా తిరిగారు. 67 సీట్లతో గెలుపుకు దగ్గరగా వచ్చి, ప్రతిపక్షనేత అయ్యారు. ఆ తర్వాత ప్రతి శుక్రవారం కోర్టులో విచారణకు హాజరవుతూనే సంవత్సరం పాటు నిరంతరాయంగా 113 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ప్రజాసంకల్ప పాదయాత్ర చేసి ముఖ్యమంత్రి అయ్యారు. జైలుకు భయపడితే జగన్ ముఖ్యమంత్రి అయ్యేవారా? ఎన్నికలకు ఇంకా 180 రోజుల సమయం మిగిలి ఉన్న ఈ తరుణంలో ఇలాంటి సంకల్పం లోకేశ్‌లో లేదని కొట్టొచ్చినట్టు కనపడుతోంది.

వైఎస్.రాజశేఖరరెడ్డి అకాల మరణం తట్టుకోలేక అనేక మంది ప్రాణాలు కోల్పోయారు. ఆయన కుమారుడిగా వైఎస్ జగన్ ఓదార్పు యాత్ర పేరిట నెలల తరబడి చనిపోయిన కుటుంబాలను పరామర్శించడానికి రాష్ట్రవ్యాప్తంగా పర్యటించడమే కాకుండా ఆ కుటుంబాలను ఆదుకోవడానికి కొంత సహాయం అందజేశారు. టీడీపీ అధినేత చంద్రబాబునాయుడును అక్రమంగా అరెస్టు చేశారనే బాధ తట్టుకోలేక కొంతమంది ప్రాణాలు విడిచినట్లు మీడియాలో వార్తలు వెలువడుతున్నాయి. అరెస్టును తట్టుకోలేక ప్రాణాలు కోల్పోయారని టీడీపీ నాయకులు సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నా, ఆ కుటుంబాల దగ్గరకు వెళ్లి ఓదార్చే ప్రయత్నం టీడీపీ నాయకులు కానీ, నారా లోకేశ్, నారాబ్రాహ్మణి, నారా భువనేశ్వరి ఏ ఒక్కరూ చేయడం లేదు. హెలికాప్టర్ ప్రమాదంలో తన కుమారుడు సంజయ్ గాంధీ చనిపోయినప్పుడు, ఇందిరాగాంధీ ముందుగా ఆ ప్రమాదంలో చనిపోయిన కో పైలట్ కుటుంబాన్ని పరామర్శించారు. నాయకుడు అంటే అలా ధైర్యం ఇవ్వాలి.

చంద్రబాబు 73 ఏళ్ల వయసులో కూడా అలుపెరగని పోరాటం చేస్తున్నారనడంలో ఎలాంటి సందేహం లేదు. ఆయనకున్న మనోధైర్యము, సంకల్పము, పట్టుదల, సమయస్ఫూర్తి, ప్రస్తుత టీడీపీ నాయకగళంలో ఇసుమంతా కూడా ఏ ఒక్కరిలో లేదు. లోకేశ్ ఈ దిశగా ఆలోచించాల్సిన అసవరం ఉంది.

వైఎస్ విజయమ్మలాగా, నారా భువనేశ్వరి, వైఎస్ షర్మిలా వలే నారా బ్రహ్మణి పార్టీలో కీలక పాత్ర పోషిస్తారని అందరూ ఊహించినా... ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తల మనోభావాలకు తగ్గట్టుగా వ్యవహరించడం లేదనే అసంతృప్తి ప్రజల్లో, పార్టీ నాయకులు, కార్యకర్తల్లో నెలకొంది. రాజమండ్రి సరిహద్దులు దాటి ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టే ఒక్క కార్యక్రమం కూడా వారు నిర్వహించకపోవడం దీనికి నిదర్శనం.

చంద్రబాబు అరెస్టు విషయంలో బీజేపీ నాయకులపై వస్తున్న విమర్శలకు వారు పెదవి విప్పకపోయినా నారా లోకేశ్‌తో సహా టీడీపీ నాయకులు మాత్రం బీజేపీ ప్రమేయమేమీ లేదని బీజేపీకి క్లీన్‌చీట్ ఇవ్వడాన్ని రాష్ట్ర ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారు. గుడ్డిగా ఆ పార్టీని సమర్థించడాన్ని బట్టే టీడీపీ బలహీనత బయటపడుతోందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

టీడీపీ అంటే నాయకులను తయారుచేసే ఫ్యాక్టరీ అని గొప్పలు చెప్పుకుంటారు. కానీ, ఆ పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు అరెస్ట్ తర్వాత ఫ్యాక్టరీలో తయారుచేసిన నాయకులు, కార్యకర్తలు ఏమైనట్లు? దీనికి టీడీపీ నాయకత్వం సమాధానం చెప్పాలి.

టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు అరెస్టు తరువాత దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్న ఆ పార్టీకి ఊపిరి పోసింది జనసేన పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్. ఇందులో ఎటువంటి సందేహం లేదు. జైల్లో చంద్రబాబును కలిసి, పొత్తు ప్రకటించిన తరువాతే టీడీపీ నాయకులు, కార్యకర్తల్లో ధైర్యం వచ్చింది. వారిలో ఆత్మవిశ్వాసం పెరిగింది. కష్టాల్లో ఉన్న టీడీపీకి జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ చేసిన ఈ సహాయాన్ని జీవితంలో వారు మర్చిపోకూడదు.

జనసేన-టీడీపీ పొత్తు కార్యాచరణ కోసం జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ తమ పార్టీ తరుఫున నాదేండ్ల మనోహర్ చైర్మన్‌గా సమన్వయ కమిటీ కూడా ఏర్పాటు చేశారు. కానీ, తమవైపు నుంచి సమన్వయ కమిటీ ఏర్పాటు చేస్తామని చెప్పిన టీడీపీ రోజులు గడుస్తున్నా... ఏమీ తేల్చడం లేదు.

ఈ నాలుగున్నరేళ్లుగా వైఎస్ఆర్‌సీపీ ఎజెండా సెట్ చేస్తోంది. వైఎస్ఆర్‌సీపీ ఎజెండాలో పడిపోవడం లేదా అనుకూల మీడియా ఎజెండాను అమలు చేయడం తప్ప టీడీపీకి సొంత ఎజెండానే లేదు. ఎంతసేపూ పీపీటీలు, మీడియా కాన్ఫరెన్సులు, సోషల్ మీడియా పోస్టులతోనే కాలాన్ని వెల్లదీస్తున్నారు. వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వం, ముఖ్యమంత్రి జగన్ కేసులతో తమను వేధిస్తుంటే, తమ నాయకులు గంటల తరబడి టెలికాన్ఫరెన్సులతో వేధిస్తున్నారని స్వయంగా టీడీపీ కార్యకర్తలే వాపోవడం దేనికి సంకేతం? ప్రపంచ బాధ శ్రీశ్రీది, కృష్ణశాస్త్రి బాధ ప్రపంచానిది అన్నట్టు... టీడీపీ బాధ ప్రపంచానిది అనుకుంటే ఎలా? ప్రజల బాధ టీడీపీ బాధ అయినప్పుడే పార్టీకి మనుగడ ఉంటుంది.

చంద్రబాబు అరెస్టును లీగల్ టీమ్‌కి వదిలేయాలి. ఈసారి టీడీపీ అధికారంలోకి రాకపోతే, ఇంకెప్పటికీ రాదు అన్నట్టుగా పరిస్థితులు ఏర్పడుతున్నాయి. కాబట్టి, ఒక్కో నియోజకవర్గంలో వంద గ్రామాలు, సుమారు 250- 300 పోలింగ్ స్టేషన్లు ఉంటాయి. ఎన్నికలకు 180 రోజులే ఉన్న నేపథ్యంలో... ఇప్పటికైనా సోషల్‌మీడియా పోస్టులకు, మీడియాకు దూరంగా ఉంటూ క్షేత్రస్థాయిలో ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా నడుచుకుంటేనే టీడీపీకి భవిష్యత్ ఉంటుంది. లేనిపక్షంలో 2019 ఎన్నికల ఫలితాలే పునరావృతం అవుతాయి.

అధికార వైఎస్ఆర్‌సీపీ వ్యూహాత్మకంగా ప్రతిపక్షాన్ని పక్కదోవ పట్టించి, 'గడపగడపకు ప్రభుత్వం', 'ఏపీకి జగనే ఎందుకు కావాలంటే', 'జగనైతేనే చేస్తాడు' వంటి వినూత్న కార్యక్రమాలు చేపడుతూ ప్రజలకు చేరువ అవుతూ వారి మనస్సులను దోచుకుంటోంది. వాలెంటీర్లతో పోలింగ్ బూతుల వారీగా సమాచారం సేకరించి, వివిధ కులాలకు జరిగిన లబ్ధిని జగన్ వాయిస్ మెసేజ్‌తో లబ్ధిదారులకు చేరవేస్తున్నారు. వైసీపీ ఇంత సూక్ష్మస్థాయి ప్రచారం చేస్తుంటే, ప్రతిపక్ష టీడీపీ మాత్రం ఇంకా ఎన్నికలు నాలుగు సంవత్సరాలు ఉన్నాయన్నట్లుగా సోషల్ మీడియా పోస్టులకు, మీడియా పోస్టులకే పరిమితమవుతోంది.

టీడీపీ స్థానిక సంస్థల ఎన్నికల్లో నామినేషన్లు విరమించుకున్నట్లు, వచ్చే అసెంబ్లీ ఎన్నికల నుంచి కూడా విరమించుకుంటుందా? అనే సందేహాలు టీడీపీ నాయకులు వ్యవహరిస్తున్న తీరును పరిశీలిస్తే రాష్ట్ర ప్రజలకు కలుగుతోంది. మొరం రాళ్లపై శిల్పాలు చెక్కడం ఎంత హాస్యాస్పదంగా ఉంటుందో ఇప్పటికైనా టీడీపీ గ్రహించి, ఊహా ప్రపంచం నుంచి బయటకు వచ్చి వాస్తవాలకు దగ్గరగా తమ రాజకీయ కార్యాచరణ రూపొందించుకుంటేనే వారికి భవిష్యత్తు ఉంటుంది. టీడీపీ నాయకులు ప్రస్తుత పనితీరులో 360 డిగ్రీలు మార్పు రావాలి. ఈ మార్పు కోసం ఏ కన్సెల్టెన్సీ దగ్గరకో వెళ్లి కోట్ల ఫీజులు చెల్లించి గోలీలు తెచ్చుకోనక్కర్లేదు. పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి, విజయవాడలో గద్దె రామ్మోహన్ రావు, శ్రీకాకుళం ఎంపీ రామ్మోహన్ నాయుడు వంటి నిఖార్సయిన నాయకులు ప్రజల్లో ఉంటూ ఎలా పని చేస్తున్నారో అధ్యయనం చేసి, దాన్నే రాష్ట్రవ్యాప్తంగా 175 నియోజకవర్గాల్లో ప్రతీ ఒక్క టీడీపీ నాయకుడు అమలు చేస్తే ఫలితం ఉంటుంది, పార్టీకి దిశా-దశా లభిస్తుంది.

# సర్వేశాఖ లో దళారీ వ్యవస్థ..!

-రివర్స్ గేర్ లో నడుస్తున్న సర్వే శాఖ.
-నీరుగారుతున్న ప్రభుత్వ లక్ష్యం.
-నంద్యాల కేంద్రంగా కొనసాగుతున్న దళారి వ్యవస్థ.
- చిచ్చు రేపుతున్న ఆర్టీవో కార్యాలయాలు.
- అడకత్తెరలో మండల సర్వేయర్లు.
- రగులుకుంటున్న భూ వివాదాలు.
- నోరు మెదపలేకపోతున్న క్రింది స్థాయి ఉద్యోగులు.

ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 17: నంద్యాల జిల్లాలో సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శాఖ రివర్స్ గేర్ లో నడుస్తోంది. జిల్లా స్థాయి అధికారుల పర్యవేక్షణ కొరవడింది. సర్వేశాఖ కొలతలతో భూ వివాదాలు చలరేగుతున్నాయి. జిల్లాలోని ఆర్టీవో కార్యాలయాలు ఇందుకు అజ్యం పోస్తున్నాయి. మండల సర్వేయర్లపరిస్థితి అడకత్తెరలో పోకచెక్కలా తయారైంది. నంద్యాల జిల్లా కేంద్రంగా సర్వేశాఖలో దళారి వ్యవస్థ పాతుకొని పోయింది. లైసెన్స్ డ్ సర్వేయర్లు దళారీలుగా మారిపోయారు. ప్రభుత్వ లక్ష్యం రివర్స్ గేర్ తోనీరుగారిపోతుంది. పెద్ద స్థాయి సర్వేయర్లు నిబంధనలకు విరుద్ధంగా కొలతలు వేస్తున్నా క్రింది స్థాయి ఉద్యోగులు నోరు మెదపలేకపోతున్నారు.ప్రభుత్వం ప్రజలకు నేరుగా ప్రభుత్వ సేవలు అందేలా గ్రామ, వార్డు సచివాలయాలనుఏర్పాటు చేసింది. గ్రామాల్లో విలేజ్ సర్వేయర్లు వేయాల్సిన కొలతలను ఆర్టీవో కార్యాలయాల్లో విధులు నిర్వహిస్తున్న డిప్యూటి ఇన్ స్పెక్టర్స్ నేరుగా కొలతలు వేస్తున్నారు. ఫలితంగా రూ.లక్షల్లో విలువైన భూముల్లో భూ వివాదాలు తలెత్తుతున్నాయి. నంద్యాల జిల్లాలో సర్వే శాఖలో సాగుతున్న దళారి వ్యవస్థ ప్రయాణంపై అందిస్తున్న ప్రత్యేక కథనం ఇది. రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రజలకు ప్రభుత్వానికి మధ్య దళాధి వ్యవస్థను తొలగించేందుకు మరియు నేరుగా అధికారులు ప్రజలకు సేవలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రయోగాత్మకంగా సచివాలయాలను ఏర్పాటు చేసింది. గ్రామ, వార్డు సచివాలయాల్లో ప్రభుత్వ శాఖల్లోని కీలకమైన తొమ్మిది శాఖల ఉద్యోగులు అందులో విధులు నిర్వహిస్తు ప్రజలకు సేవలు అందిస్తున్నారు. రెవెన్యూ శాఖలోని ప్రధానమైన సర్వేశాఖకు సంబంధించి గ్రామ సర్వేయర్లు పని చేస్తున్నారు. ప్రభుత్వం భూములకు కొలతలు వేసేందుకు అత్యంత సర్వే శాఖకు ప్రాధాన్యత కల్పిస్తున్నది . ప్రస్తుతం జగనన్న భూ రక్ష బుహక్కు పథకం ఒక యజ్ఞంలా సాగుతూ భూములను క్రమబద్ధీకరిస్తున్నది. ఒక వైపు ప్రభుత్వం నిర్దిష్టమైన లక్ష్యంతో ముందుకు సాగుతుంటే దీనికి సంబంధించిన కీలకమైన సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శాఖ రివర్స్ గేర్ లో ప్రయాణించడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. గ్రామాల్లో విలేజ్ సర్వేయర్లు భూములను కొలతలు వేయాల్సి ఉంటుంది. అయితే విలేజి సర్వేయర్లు వేసిన కొలతలపై అభ్యంతరాలు ఉంటే మండల సర్వేయర్లు కొలతలు వేస్తారు. మండల సర్వేయర్ల కొలతలపై అభ్యంతరాలు ఉంటే ఆర్టీవో కార్యాలయాల్లోని డిప్యూడి ఇన్ స్పెక్టర్స్ కొలతలు వేస్తారు. అదేవిధంగా డిఐల కొలతలపై అభ్యంతరాలు ఉంటే అసిస్టెంట్ డైరెక్టర్ హెూదాలో కొలతలు వేస్తారు. కానీ నంద్యాల జిల్లాలో ఇందుకు భిన్నంగా భూములను కొలతలు వేయడం ఒకింత ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. గ్రామ సర్వేయర్లను కాదని మండల సర్వేయర్లను ప్రక్కన పెట్టి డిప్యూటీ ఇన్ స్పెక్టర్స్ కొలతలు వేస్తున్నారు. కొలతల సమయంలో భూ యజమానులు అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నా ఆర్డీవోలు ఆదేశించారని డిఐలు చెప్పడం మరి ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. ఇటీవల నంద్యాలలో మాజీ మంత్రి ఎన్ ఎం డి ఫరూక్ కుటుంబ సభ్యులకు సంబంధించిన భూముల కొలతలు వేయడం పెద్ద నంద్యాల డివిజన్ డిఐ వేయడం దుమారాన్ని రేపుతోంది. మండల సర్వేయర్ కొలతలు వేయకుండానే ఆర్డీవో కార్యాలయంలోని డిఐ కొలతలకు రెండు సార్లు వెళ్ళారు. ఆ భూమి వివాదాస్పదం కావడంతో భూ యజమానులు జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసినట్టు విశ్వసనీయంగా తెలుస్తోంది. రెండు రోజుల క్రితం ఎస్ఆర్ బిసి కాలనీ సమీపంలో భూమి కొలతలకు ఆర్టీవో కార్యాలయం నుంచి నోటీసులు జారీ అయ్యాయి. అక్కడ ఒక వెంచర్లకు సంబంధించి రీ సర్వే కొలతలు సర్వే శాఖలోని దళారి వ్యవస్థ కొలతలు వేసింది. నంద్యాలలోని సర్వే శాఖ దళారి వ్యవస్థ జిల్లా వ్యాప్తంగా కొలతలు వేస్తున్నారు. రెండు నెలల క్రితం శిరివెళ్ళ మండలంలో దళారీలు కొలతలు వేశారు. ఆర్డీవో కార్యాలయాలకు ధరఖాస్తులను అందించి అక్కడి నుంచి దళారీలు కథను నడిపిస్తున్నారు. ఆర్టీవో కార్యాలయాల్లో పర్యవేక్షణ లేకుండా ధరఖాస్తు అందిన వెంటనే డిఐలకు పంపి వెంటనే కొలతలు వేయించేందుకు ఉత్సాహాన్ని చూపిస్తున్నారు. గ్రామ, మండల స్థాయిలో కొలతలు వేశారా! లేదా! అన్నది పరిశీలించకుండానే ధరఖాస్తులను డిఐలకు పంపిస్తున్నారు. డిఐలు గ్రామ, మండల స్థాయిలో కొలతలు వేశారా? లేదా? అని కిందిస్థాయి సిబ్బందిని అడగకుండానే, నేరుగా భూ యజమానులకు నోటిసులను జారీ చేస్తున్నారు. కాకపోతే ఒక నోటీసును మండల, గ్రామ స్థాయి సర్వేయర్లకు పంపించి మమ అనిపిస్తున్నారు. జిల్లా కేంద్రంలోని సర్వే శాఖలో దళారి వ్యవస్థ వేర్లురుకొని పోయింది. ఇక డివిజన్ స్థాయిలో ఏ స్థాయిలో



ఉంటుందో అంచనా వేయలేక పోతున్నారు. డివిజన్ స్థాయి అధికారులే కొలతలకు వస్తుంటే క్రింది స్థాయి ఉద్యోగులు నోరు మెదపలేక కొలతలకు హాజరవుతున్నారు. నంద్యాల సర్వేశాఖలోని కీలక అధికారి ఒకరి నేతృత్వంలో దళారి వ్యవస్థ చెలరేగి పోతుంది. ఆ కీలక అధికారిని సర్వే శాఖలో దమ్మున్న సీనియర్ సర్వేయర్ అంటూ భూ యజమానులను బుట్టలో వేసుకుంటున్నారు. ప్రభుత్వ విధి విధానాలు తెలియని భూ యజమానులు కొలతలు వేస్తే సరిపోతుందన్న అపోహతో ఆర్డీవో కార్యాలయాలను ఆశ్రయిస్తున్నారు. చివరకు భూ వివాదాలు తలెత్తినప్పుడు ప్రభుత్వ విధి విధానాలను తహశీల్దార్లు భూ యజమానుల ముందు ఉంచుతున్నారు. నంద్యాల నడిబొడ్డులోని గుడ్ షెప్పర్డ్ పాఠశాల వద్ద నిబంధనలకు విరుద్ధంగా కొలతల అంశం ఇరువర్గాల మధ్య కవ్వింపు చర్యల వరకు వెళ్ళడం కొసమెరుపు

